

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

24 డిసెంబర్ 2025 పేజీలు : 08


## మొదలైన క్రిస్మస్ సంబరాలు





నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :

విద్యుత్ కాంతులతో ముస్తాబైన చర్చిలు.. ఆనందానికి ప్రతిరూపం, శాంతికి నిదర్శనమైన క్రిస్మస్ పండుగ వేళ నెల్లూరు నగరం పండుగ శోభను సంతరించుకుంది. మరి కొద్ది గంటల్లో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో వేడుకలకు సిద్ధమయ్యారు. నెల్లూరులోని చారిత్రాత్మక సెయింట్ జోసెఫ్ చర్చి (సంతా పేట), సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి, సెయింట్ ఆంథోనీ చర్చిలు రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించబడ్డాయి. చర్చి ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీలు, నక్షత్రాలు, గొర్రెల కాపరుల ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.నేడు అర్ధరాత్రి నుంచి చర్చిల్లో ప్రత్యేక దివ్యబలి పూజలు, కీర్తనల కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. చర్చిల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.శాంతి, ప్రేమల సందేశాన్ని పంచే ఈ క్రిస్మస్ పండుగ నెల్లూరు ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుకున్నారు.

# రైతులకు యూరియా కరవు

- సొసైటీ రైతు సేవా కేంద్రాల్లో వక్రమార్గాన యూరియా తరలింపు
- అందుబాటులో లేని యూరియా
- పాడిగాపుల్లో రైతులు




జలదంకి, మేజర్‌న్యూస్ :

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు యూరియా కష్టాలు ఎదుర్కోగా రబీ సీజన్లోను యూరియా అవస్థలు వారికి పునరావతం అవుతున్నాయి. పంటలు సాగు చేస్తున్న రైతులు యూరియా వినియోగిస్తుండగా ప్రభుత్వం అరకొరగా సరఫరా చేస్తుండడంతో పాటు వచ్చిన యూరియాను సొసైటీ, రైతు సేవ కేంద్రాల్లో వక్రమార్గాన తరలించడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. యూరియా ఎక్కడ ఉందంటే అక్కడికి పరుగులు తీయాల్సిందే. సొసైటీ రైతు సేవ కేంద్రాల్లో యూరియా బస్తాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతు సేవ కేంద్రాలకు యూరియా సరఫరా అవుతున్నా.. రైతులకు రాజకీయ ముద్ర వేసి యూరియా అందకుండా చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వచ్చిన యూరియాను సొసైటీ రైతు సేవ కేంద్ర సిబ్బంది సర్దుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

### వక్ర మార్గాన యూరియా..

ఇటీవల మన గ్రోమోర్ వక్రమార్గాన పడుతుందని, దీంతో అసలైన రైతులకు యూరియా అందడం లేదని రైతుల ఆరోపిస్తున్నారు. అయితే ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో మాత్రం యూరియా సమృద్ధిగా ఉంది. అక్కడికి రైతులు వెళితే.. అధిక ధరలు చెప్పి రైతులను దోచుకుంటున్నారు. సొసైటీ రైతు సేవా కేంద్రాల్లో, అసలైన రైతుకు యూరియా ఇచ్చేందుకు ఆధార్‌కు ఒకటే ఇస్తున్నారు. రాత్రి సమయాల్లో మాత్రం ఆటోలు, మరెన్నో వాహనాల్లో యూరియా తరలిస్తున్నా రని.. ఇదేం పరిస్థితి అంటూ రైతులు లబోదిబోమంటున్నారు. సొసైటీ, రైతు సేవ కేంద్రాల్లో వచ్చే యూరియాను ఆయా గ్రామాల్లో అధికారు లు పక్కాగా పంచితే రైతులకు మేలు జరుగు తుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రభు త్వం నుండి సక్రమంగా వస్తున్న యూరియాను కొందరు తగ్గదారి పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై సొసైటీ, రైతు సేవా కేంద్రాల సిబ్బందిని వివరణ కోరగా.. మండలంలో ఎక్కడ యూరియా కొరత లేదని, ఎక్కడ వక్రమార్గాన తరలించడం లేదని, రాజకీయ ప్రమేయాలు కూడా లేవంటూ చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ మండలంలో రైతులు మాత్రం యూరియా కోసం అధికారులు చుట్టూ, రాజకీయ నాయకులు చుట్టూ తిరుగుతున్నా.. వారికి యూరియా అందడం లేదు. ఈ విషయంపై జిల్లా అధికారులు జలదింకి మండలంలో రబీ సీజన్లో మొదటి నుండి ఎన్ని టన్నులు యూరియా వచ్చింది.. ఎక్కడెక్కడ పంపిణీ చేశారో.. అనే విషయాలపై విజిలెన్స్ విచారణ జరిపితే,

-మిగతా 2లో

## మహాత్మా గాంధీ నరేగా కాపాడండి

- గాంధీజీ బదులు నాధు రామ్‌జీ పేరు పెడతారా..
- 60 రోజుల ఉపాధికి సెలవు ప్రకటిస్తారా
- జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే.సంజయ్ కుమార్




నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

గ్రామీణ ప్రజల ఉపాధికి అభ్యున్నతికి 2005వ సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రారంభించిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంను నీరుగారుస్తూ.. నేడు ఎన్‌డిఏ ప్రభుత్వం విబిజి రామ్‌జి బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టడం అన్యాయమని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే.సంజయ్ కుమార్ అన్నారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గాంధీ బొమ్మ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. పేర్లు మార్చి ప్రజలను ఏమార్చవద్దని, ఫెడరల్ వ్యవస్థకు, రాజ్యాంగ స్ఫూర్తికి

-మిగతా 2లో

## యుద్ధ ప్రాతిపదికన సౌకర్యాలు కల్పించాలి



### కలెక్టర్ హిమాన్ను శుక్ల

మొంథా తుపాను ప్రభావిత గ్రామాల బాధితులకు కల్పించాల్సిన మౌలిక వసతులపై ఆయాశాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

ఇటీవల జిల్లాలో సంభవించిన మొంథా తుపాను ప్రభావిత గ్రామాల్లో గుర్తించిన 3520 కుటుంబాలకు ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలను యుద్ధప్రాతిపదికన కల్పించాలని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో మొంథా తుపాను ప్రభావిత గ్రామాల బాధితులకు కల్పించాల్సిన మౌలిక వసతులపై ఆయాశాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మొంథా తుపాను సమయంలో జిల్లాలో 3520 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి, వారు నివసిస్తున్న గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను, ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తించినట్లు చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి విపత్తు సంభవించినా వీరందరూ సురక్షితంగా ఆయా గ్రామాల్లోనే ఉండేలా చూడాలన్నది ప్రధాన లక్ష్యంగా కలెక్టర్ వివరించారు. వీరందరికి ఆయాశాఖల అధికారులు నిర్దేశిత సమయంలోగా ప్రభుత్వపరంగా

-మిగతా 2లో

# సరికొత్త ఆలోచనలతో నుడాకు ప్రత్యేక గుర్తింపు

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీకి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా సరికొత్త ఆలో చనలతో, వినూత్నంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నుడా అధికారులకు సూచించారు. మంగళవారం నెల్లూరు నగరంలోని వేదాయపాలెం లో గల నుడా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నుడా అథారిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. తొలిసారిగా నుడా కార్యాలయానికి విచ్చేసిన కలెక్టర్‌కు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అజెండాలోని పలు అంశాలపై కమిటీ సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నుడా పరిధి వేగంగా విస్తరిస్తోందని, నుడా పరిధిలో అనేక పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని తెలిపారు. దీంతో ఆయా ప్రాంతాల్లో గృహ సముదాయాలు, పాఠశాలలు, హాస్పిటల్స్, మాల్స్ వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందనున్నాయని చెప్పారు. ఈ మొత్తం అభివృద్ధి ప్రక్రియలో నుడా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల్లో మంచి గుర్తింపు పొందేలా ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను నుడా చేపట్టాలని సూచించారు. ఎంఐజి హౌసింగ్ ప్రాజెక్టులతో పాటు పెద్ద నగరాల్లో ఉన్న వండర్‌లా, వాటర్ పార్కులు, అడ్వెంచర్ పార్కులు వంటి వినోదాత్మక ప్రాజెక్టులను అభివృద్ధి చేసి నుడా అంటే ప్రజల్లో ఒక బ్రాండ్ ఇమేజ్ ఏర్పడేలా సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టులను పీపీపీ పద్ధతిలో చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. తాను రెండోసారి నుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టానని, చిరకాలం నిలిచిపోయే అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే తన ఆశయమని తెలిపారు. ఇందుకు కలెక్టర్ సహాయసహకారాలు అందించాలని కోరారు. ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు, నెల్లూరు రింగ్ రోడ్డు ఏర్పాటుకు సహకారం అందించాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. నుడా పరిధిలో కొన్ని భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, కొన్ని చోట్ల భూ సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నెల్లూరు రింగ్ రోడ్డు డిజైన్లు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మరో సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భూ సమస్యలను వెంటనే పరిష్కరించి నుడాకు అప్పగించాలని నుడా వైస్ చైర్మన్‌ను ఆదేశించారు. నుడా అభివృద్ధికి ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో నుడా కార్యదర్శి అల్లంపాటి పెంచల్‌రెడ్డి, ప్లానింగ్ అధికారులు హిమబిందు, కాలేషా, ఏవోలు హేమ లత, ఈశ్వర్‌రాజు, ఈఈ చంద్రయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ రాఘవేంద్రం, టూరిజం అధికారి ఉషశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

**ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న ప్రతి రూపాయి కూడా ప్రజలకు చేరాలి**

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి రంగాల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను జిల్లాకు మంజూరు చేస్తుందన్న కలెక్టర్, ఆ నిధులను నూటికి నూరు శాతం వినియోగించుకునేలా అన్ని శాఖల అధికారులు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న ప్రతి రూపాయి కూడా ప్రజలకు చేరడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, సమగ్ర శిక్ష, జల్ జీవన్ మిషన్, పీఎం శ్రీ పాఠశాలలు, స్వచ్ఛ భారత్ మిషన్, ఐసిడిఎస్ సంక్షేమ పథకాలు, పీఎం కృషి వికాస్ యోజన, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, ఉపాధి హామీ పథకం, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన మొదలైన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ, జిల్లాలో ఆయా పథకాల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీఎఫ్ఓ మహబూబ్ బాషా, సిపిఓ నరసింహారావు, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సత్యవేణి, డీఈఓ బాలాజీ రావు, సమగ్ర శిక్ష పివో వెంకటసుబ్బయ్య, డ్వామా పిడి గంగాభవాని, హౌసింగ్ పీడీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కరవు

(మొదటి పేజీ తరువాయి)

యూరియా దొంగలు బయటపడే అవకాశం ఉంది. జిల్లా కలెక్టర్ స్పందించి జలదంకి మండలంలో జరుగుతున్న యూరియా దందాకు అడ్డుకట్ట వేసి అసలైన రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

**బీదా రవిచంద్రను సన్మానించిన**

# గుర్రం జాషువా సేవా సొసైటీ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా నూతన టిడిపి అధ్యక్షులుగా నియమితులైన ఎంఎల్సి బీద రవిచంద్రని వారి కార్యాలయములో మంగళవారం సాయంత్రం భారత్ సేవా ఫౌండేషన్, గుర్రం జాషువా సేవా సొసైటీ సభ్యులు సంయుక్తంగా ఘనంగా సత్కరించారు. భారీ కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానించారు. సెక్రటరీ ఖాసిం మాట్లాడుతూ నిరాడంబరుడు, కార్యాదీక్షాదక్షుడైన రవిచంద్రగారి ఆధ్వర్యంలో జిల్లా టిడిపి అన్ని ఎన్నికల్లో విజయవంతంగా ముందుకు సాగిపోగలదని ఆకాంక్షిస్తున్నామని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో సెక్రటరీ ఖాసింతోపాటు సభ్యులు ఎ.వి.సుబ్బారావు, కొమ్మల కృష్ణయ్య, జనార్ధన్ ముది వర్తి బాబు, కిర్మాణీ హూస్సేన్, శిరీషా, కృష్ణమనాయుడు, గంధం అంకయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## యుద్ధ ప్రాతిపదికన సౌకర్యాలు కల్పించాలి



(మొదటి పేజీ తరువాయి)

అన్ని వసతులు కల్పించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషిచేయాలన్నారు. గుర్తించిన వారిలో 780 మందికి ఆధార్‌కార్డులు లేవని, 820మందికి రేషన్‌కార్డులు లేవని, జనవరి 31 లోగా వీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఇవో, సివిల్ సప్లయిస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 1400మంది మహిళలను పొదుపుసంఘాల్లో సభ్యులుగా చేర్పించాలని డిఆర్‌డిఎ పీడీకి సూచించారు. 1300 మందికి బ్యాంకు అకౌంట్లు ప్రారంభించాలని ఎల్‌డిఎంకు సూచించారు. 1800మంది ఇళ్ల స్థలాలు, 1000 మందికి ఇళ్లు, ఇంటి మరమ్మతులు చేపట్టాలని హౌసింగ్ అధికారులను, డిఆర్‌వోను ఆదేశించారు. జాబ్‌కార్డులు, ఫిషర్‌మెను మెంబర్‌షిప్ ఇప్పించాలన్నారు. సామాజిక పింఛన్లు 20మందికి, 43మందికి తల్లికి వందనం, 438 మందికి దీపం కనెక్షన్లు మంజూరు చేయాలని ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. 34మంది పిల్లలు బడికి వెళ్లకుండా ఉన్నారని, వారందరిని పాఠశాలల్లో చేర్పించాలని డిఇవోను ఆదేశించారు. సిసి రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ 3520 కుటుంబాలకు గుర్తించిన అన్ని సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను నిర్దేశించిన గడువులో కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్‌వో విజయకుమార్, జడ్పీ సిఇవో శ్రీధర్‌రెడ్డి, డిపివో వసుమతి, డిఆర్‌డిఎ, మెప్మా పిడిలు నాగరాజకుమారి, గంగాభవాని, ఎల్‌డిఎం మణి శేఖర్, ఫిషరీస్ జెడి డాక్టర్ శాంతి, మెప్మా పిడి లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ నరేగా కాపాడండి




(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాలను చెప్పు చేతల్లో పెట్టుకోవాలని కేంద్రం చేస్తున్న కుటిల ప్రయత్నాలు ఒంటెత్తు పోకడలను నిరసిస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా అనేక మంది గ్రామీణ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న మోదీ, కార్పొరేట్, పెత్తనదారి విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో షర్మిల రెడ్డి నాయకత్వాన ఈ కార్యక్రమం నిర్వహించామని వివరించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు లోటు బడ్జెట్‌తో అప్పుల ఊబిలో కూరుకుపోయి అల్లాడిపోతుంటే.. ఈ పథకాన్ని 60 :40 పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారం 40శాతం భరించడమయ్యే పని కాదని, దానివల్ల గ్రామీణ ఉపాధి పూర్తిగా దెబ్బతినిపోతుందని, ఉపాధి హామీ పథకంపై ఆధారపడ్డ పేదలు, గిరిజనులు ఆదివాసీలు జీవితాలు సర్వనాశనం అయిపోతాయని, అనేకమంది పేదలు ఇప్పటికే వలసలు పోతున్నారని ఆందోళన చెందారు. ఇప్పటి వరకు 100 శాతం పూర్తిగా నరేగా పనులకు కేంద్రం ఆర్థిక సహాయం చేస్తే ఈ కొత్త పథకం వల్ల 40 శాతం రాష్ట్రంపై పెనుభారం పడుతుందని ఎట్టి పరిస్థితుల్లో నరేగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పార్లమెంటు సభ్యుడుపై ఉందన్నారు. ఎన్డీఏ కూటమిలో ఉన్న తెలుగుదేశం పార్టీ బలంగా తన వాదన వినిపించాలని, ఇప్పటికే ప్రత్యేక హోదా ఉసెత్తని ఎంపీలు, కనీసం దీనిపైనైనా మాట్లాడాలని సీఎం చంద్రబాబు నాయుడు పేదల హక్కుల గురించి గళమెత్తాలన్నారు. ఇప్పటికే ఈ సంవత్సరానికి నరేగా పనులు 12:50 లక్షల కోట్ల పని దినాలను 7.50 లక్షల కోట్లకు కుదించారని, రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను చట్టాలను పూర్తిగా ఎన్డీఏ ప్రభుత్వం నీరుగారుస్తుందని, పేద ప్రజల హక్కులను ఆకలిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ అలు పెరగని పోరాటం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ సుధీర్, 42వ వార్డు ఇంచార్జ్ ఇర్ఫాన్, మైనార్టీ నాయకులు హనీఫ్, సేవాదళ్ సుజాత, ధనుంజయ్ పాల్గొన్నారు.

# సుపరిపాలన వారోత్సవాలను జయప్రదం చేయండి

వింజమూరు, మేజర్‌న్యూస్ : వింజమూరులోని బీజేపీ కార్యాలయంలో మండల బీజేపీ అధ్యక్షులు అంబటి ఈశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి, అటల్ స్మృతి సంవత్సర వారోత్సవాలు నిర్వహణ కోసం బీజేపీ జాతీయ పార్టీ అధ్యక్షులు నితిన్ నిబిన్ పిలుపుమేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాలతో జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎస్.వంశీధర్ రెడ్డి సహకారంతో 5మెన్ కమిటీను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సన్నీ గంటి శీనయ్య బీజేపీ ఉదయగిరి అసెంబ్లీ మాజీ కన్వీనర్ కంది. మల్లికార్జున రెడ్డి బీజేవైఎం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లం శరత్‌లను ఫైవ్ మెన్ కమిటీగా రాష్ట్ర శాఖ నియమించడంతో వింజమూరులో జరిగిన ఉదయగిరి అసెంబ్లీ సమావేశం లో ముఖ్యఅతిదిగా పాల్గొన్న ముక్కు రాధా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. వాజ్ పేయి రాజకీయ ప్రస్థానం, మౌలిక సదుపాయాలు, విదేశాంగ విధానం, ప్రజా సంక్షేమ రంగాలలో చేసిన ముఖ్యమైన సంస్కరణలతో సహా సుపరిపాలన కొరకు చేసిన కృషిని ఒక ఉత్సవంగా జరపడం, బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు కార్యకర్తలను సమీకరించి పార్టీ వ్యవస్థను బలోపేతం చేయడం వాజ్ పేయి వారసత్వ సంరక్షకుడిగా పార్టీ పాత్రను మరింత పటిష్టం చేయడం ఆయన సందేశంలో దేశం ప్రథమం అనే విలువలను హైలైట్ చేసి వారి వారసత్వాన్ని వికసిత భారత్ దిశగా ముందుకు తీసుకెళ్లడం దేశవ్యాప్త భాగస్వామ్యంలో అన్ని కార్యకలాపాలను నిర్వహించి పౌరులకు, యువతకు ప్రేరణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలలో కార్యశాలలు నిర్వహించడం డిసెంబర్ 24న వాజ్ పేయి విగ్రహాలను, స్మారక చిహ్నాలు వద్ద స్వచ్ఛత కార్యక్రమాలు, రాష్ట్ర, జిల్లా బీజేపీ కార్యాలయాల వద్ద దీపాలు వెలిగించడం, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో సమ్మేళనాలు నిర్వహించడం, డిసెంబర్ 25 నుంచి 31వ తేదీ వరకు వారోత్సవాలలో భాగంగా మండల స్థాయిలో పార్టీ కార్యాలయాలో అటల్ చిత్రపటాలకు పూలమాలంకరణ చేసి ఒక పండగ వాతావరణం లో సమావేశాలు



నిర్వహించడం, అటల్ స్మృతి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అన్ని నగరపాలక సంస్థలు మరియు విధాన పరిశోధన సంస్థలలో సుపరిపాలన సమ్మేళనాలు నిర్వహించడం నగరాల్లోని కూడళ్ళుకు, పార్కులకు వాజ్ పేయి పేరు పెట్టడం నూతనంగా విగ్రహాలను స్థాపించడం, దానితో పాటుగా అటల్ వన్ పేరుతో ఉద్యానవనాలను అంకితం చేస్తూ ఒక ప్రత్యేక పథకాన్ని కూడా చేయాలని జిల్లా స్థాయిలోనూ మరియు ప్రముఖ నగరాలలో కవి సమ్మేళనాలు, చిత్రకళా పోటీలు, (గ్రాఫిక్స్, రీల్ పోటీలు క్విజ్ పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యక్తిత్వ వికాస పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని సంపాదకీయ వ్యాసాలు రాయడం, యూట్యూబ్ కంటెంట్, వలాగింగ్ కూడా ప్రోత్సహించడం తదితర కార్యక్రమాల ద్వారా వాజ్ పేయి జీవితము సాధించిన విజయాల ఆధారంగా రూపొందించే గ్రాఫిక్స్, రీల్స్ సోషల్ మీడియాలో మాధ్యమాలలో పోస్ట్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని మోర్చాలు, కమిటీలు సహా ఎన్నికైన ప్రజాప్రతినిధులందరూ ఈ అభియాన్ యొక్క ప్రణాళిక, అమలలో భాగస్వాములు అవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చీధర్ల శివ పార్వతి, జిల్లా కార్యదర్శి మారెళ్ల బ్రహ్మారెడ్డి, కార్యవర్గ సభ్యులు చుండి హరి గోపాల్, వరికుంటపాడు మండలం ప్రెసిడెంట్ ఏనుగు ప్రభాకర్ రెడ్డి, నాయకులు, కొండారెడ్డి, కే.అరుణరెడ్డి, శీలం మాల్యాద్రి, మూలే బాలకృష్ణ రెడ్డి, మేకపాటి మాల్యాద్రి, ముడుమల రమేష్ రెడ్డి, రామ్ చంద్ర, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడి టీవీ, కంప్యూటర్లు పంపిణీ



రాపూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని బొజ్జనపల్లి పంచాయతీ వీరాయపాలెంలో కోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ యూనిట్ రాంకి ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో వంతెన నిర్మించి సోమవారం రాంకీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవీ రామ్ రెడ్డి ప్రారంభించారు. వర్షాకాలంలో కాలువ దాటడానికి వీరాయపాలెం గ్రామ ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రామ్‌కి ఫౌండేషన్ ముందుకు వచ్చి ప్రజల సౌకర్యార్థం వంతెనను నిర్మించడం జరిగింది. ఈసందర్భంగా బొజ్జనపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 72 ఇంచెస్ ఎల్ఈడి టెలివిజన్‌ను 2 కంప్యూటర్లను విరాళంగా ఇవ్వడం జరిగింది. పాఠశాల లోని పిల్లలకు డిజిల్ క్లాసులు బోధన నిమిత్తం ఎల్ఈడి టీవీ రాంకీ ఫౌండేషన్ నిర్వాహకులు ఉచితంగా అందించారు. ఈకార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, మండల టీడీపీ అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి, పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ అధ్యక్షులు చెన్ను తిరుపాల్ రెడ్డి తదితరులకు కోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఫ్యాక్టరీ యూనిట్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ పి బ్రహ్మయ్య, హెచ్ ఆర్ హెడ్ ఆళ్ళ అమర్నాద్ రెడ్డి, ఫ్యాక్టరీ సిబ్బంది, వీరాయిపాలెం, బొజ్జనపల్లి ప్రజలు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడికి సత్కారం

నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బీద రవిచంద్రని, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకముగా కలిసి ఘనంగా సన్మానించారు. నెల్లూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు సాళువ, బొకే వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ.. నిబద్ధతకు గుర్తింపు బీద రవిచంద్ర పార్టీకి అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని, ఆయన కష్టానికి తగిన గుర్తింపు లభించిందని కొనియాడారు. పార్టీలో అట్టడుగు స్థాయి కార్యకర్త నుండి నేడు జాతీయ స్థాయికి, జిల్లా అధ్యక్ష పదవికి ఎదగడం ఒక గొప్ప విషయమని, ఇది ఆయన క్రమశిక్షణకు నిదర్శనమని తెలిపారు. ఒకే పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా సేవలు అందించడం విశేషమని, ఆయన నాయకత్వంలో



జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రవీణ్ రెడ్డి, సింగంశెట్టి శ్రీరామ్, మార్కెట్ సురేష్ (ఏఎంసి డైరెక్టర్), నక్కల శివకృష్ణ, శ్రీపతి రాము, మహేష్ శర్మ, పేనేటి శ్రీకాంత్, పవన్ యాదవ్, రాజేష్, దివాణం సురేష్ బాబు, పప్పు సాయి కృష్ణ, చంటి, దాసరి పోలయ్య, షఫీ, మహేష్, షేక్ కరీం, శ్రీహర్ష, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## సిటీ ప్లానర్‌గా రఘునాథరావు

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు కార్పొరేషన్ ఇన్‌చార్జ్ డిప్యూటీ సిటీ ప్లానర్‌గా ఉన్న రఘునాద్‌రావును సిటీ ప్లానర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. నగర పాలక సంస్థలో సీపీగా ఉన్న హిమబిందును నెల్లూరు కార్పొరేషన్‌కు అడిషనల్ కమిషనర్‌గా గ్రామ వార్డ్ సచివాలయం విభాగంకి డెప్యూటేషన్‌పై నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసింది. అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా ఉన్న రఘునాథరావుకు అదనంగా డిప్యూటీ సిటీ ప్లానర్, సిటీ ప్లానర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : మైనర్లు వాహనాలు నడిపితే వారితోపాటు వాహన యజమానిపై కూడా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్టేషన్ సమీపంలోని మెయిన్ బజార్ పై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మైనర్లు ద్విచక్ర వాహనం తోల తూ పట్టుబడిన వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి హెచ్చరించారు. మరోసారి వారికి వాహనం ఇస్తే శాఖాపరమైన చర్యలు చేపడతామన్నారు. మైనర్లకు రహదారిపై అవగాహన లేక ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మానికల శేషమ్మకు ఆర్థికసాయం



కావలి, మేజర్‌న్యూస్ : మండలం మార్కండేయపురంలోని మాలికల శేషమ్మ ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ప్రభుత్వ వైద్యశాలలో గుండెకి సంబంధించి స్టంట్ వేయించుకున్నారు. నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన శేషమ్మ ఆర్థికంగా దినవస్థితిలో ఉన్న విషయాన్ని మార్కండేయపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకృష్ణయ్య ఉపాధ్యాయులు, టి.రామకృష్ణారెడ్డి తెలుసుకొని వారి గృహానికి సరుకు నిమిత్తం మంగళవారం 1000 రూపాయలు సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమెకు సూచించారు. అనంతరం శేషమ్మ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు చేసిన ఈ దాతృతానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొండాయపాళెంలో రెవెన్యూ గ్రామసభ



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : మండలంలోని కొండాయపాళెం పంచాయతీ గానుగపెంటపల్లి సచివాలయంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తహసీల్దారు రామ్మోహన్ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలో వివిధ భూ సమస్యలపై రైతులు 22 అర్జీలు అందజేశారని, వాటికి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అబ్బాస్అలీ, వీఆర్వో మాలకొండయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ఆర్డీఓ




కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో సమావేశ మందిరంలో పదో తరగతి 100 రోజుల కార్యచరణ ప్రణాళిక పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో తహసిల్దారు ఎంపీడీవో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసులు అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, స్పెషల్ అధికారి ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# వెలిగొండ పూర్తయితేనే మెట్ట ప్రాంతాలు సస్యశ్యామలం



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : వెలిగొండ పూర్తయితేనే కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు డాక్టర్ జీ.సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక షాదీమంజిల్లో రాష్ట్రంలోని జలాశయాలు, సాగు, తాగునీటి కష్టాలపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పోలవరం, వెలిగొండ, పెద్దిరెడ్డిపల్లి, సోమశిల హైలెవల్ కెనాల్ తదితర వాటిపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టులు పూర్తి చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. స్వాతంత్ర్య వచ్చి 79 ఏళ్లు కావస్తున్నా నేటికీ పలు గ్రామాలు సాగు, తాగునీటి వసతికి నోచుకోలేదన్నారు. దీంతో బంగారం వండే భూములను వదిలి ప్రజలు ఉపాధి కోసం వలసబాట పడుతున్నారన్నారు. ప్రాజెక్టుల నిర్మాణాల్లో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఏడాదికేడాది వాటి నిర్మాణ వ్యయం రెట్టింపవుతోందన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయాలని ప్రజలు పాలకులపై వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం రూ.400 కోట్లు వెచ్చిస్తే పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పూర్తయి ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు మండలాల్లో లక్ష ఎకరాల భూమి సాగులోకి రావడంతో పాటు తాగునీటి కష్టాలు తీరుతాయన్నారు. ఆరేళ్లుగా ఉదయగిరిని జిల్లా చేయాలని ఉద్యమం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇటీవల రెవెన్యూ డివిజన్ల పునర్విభజనలో సైతం ఉదయగిరికి అన్యాయం జరిగిందన్నారు. దీనిని బట్టి చూస్తుంటే మెట్ట ప్రాంతాలపై పాలకులకు ఏమాత్రం శ్రద్ద ఉందో అర్ధమవుతోందన్నారు. ప్రజలు చైతన్యవంతమై ఉద్యమాలను ఉధృతం చేస్తే తప్ప ప్రభుత్వాలు దిగరావన్నారు. ఆనంతరం రాష్ట్ర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక (వీఏఏ) ఆధ్వర్యంలో వచ్చేనెల 24న నిర్వహించే తిరుపతి ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలని కరత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీఏవీ, జేవీవీ నాయకులు డాక్టర్ వేణుగోపాల్, దస్త గిరిఅహ్మద్, శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ శ్యాంప్రసాద్, లక్కు ప్రసాద్, నారాయణరెడ్డి, న్యాయవాది శేషారెడ్డి, ఓబులరెడ్డి, బసిరెడ్డి మాలకొండారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్‌ఓలకు సహకరించండి : కమిషనర్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగర నియోజకవర్గం 117 పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి విలువైన సూచనలను ఆహ్వానిస్తున్నామని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వైఓ నందన్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్‌ఓ మాట్లాడుతూ.. ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి వివిధ అంశాలపై తగు చర్యలు తీసుకోవడానికి సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలో కొత్త ఓటర్లను గుర్తించడంలో, ఓటరు నమోదు చేయించడంలో స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎల్‌ఓలకు సహకరించాలని కమిషనర్ సూచించారు. ఎస్ఎస్‌ఆర్‌-2025 ఎలక్టోరల్ రోల్ సవరణలపై చర్చలు జరిపేందుకు ఎన్నికల సంఘం చట్టపరమైన, అధికారుల జవాబుదారీతనానికి కట్టుబడి ఉందని వివరించారు. ఎస్ఎస్ ఆర్‌-2025కి సంబంధించి పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై పరిష్కారం అందించామని తెలిపారు. ఓటరు జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే క్రమంలో, ఒకే పోలింగ్ బూత్ పరిధిలోఉండేలా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో నగర నియోజకవర్గ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, 117-నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గ ఏఈఆర్‌ఓ షఫీ మాలిక్, నెల్లూరు అర్బన్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్, నెల్లూరు నగర పాలక సంస్థ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

### మాకు మా కుటుంబానికి ఏమి జరిగినా..

# బాధ్యులు డాక్టర్ వెంకటరమణ, పద్మావతి శ్రీదేవిలే..

## వృద్ధ దంపతుల ఆవేదన




కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణంలో స్థానిక జర్నలిస్టు క్లబ్ కార్యాలయంలో చెరుకూరి మరియమ్మ, నరసయ్య వృద్ధ దంపతులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. మేము రోడ్డు మార్గంలో బ్రతుకు తెరువు కోసం కూరగాయలు చికెన్ బంకు పెట్టుకొని జీవిస్తున్నాం. అయితే కావలికి చెందిన డాక్టర్ వెంకటరమణ పద్మావతి శ్రీదేవి రౌడీల చేత మమ్ములను అక్కడి నుంచి ఖాళీ చేయించాలని బెదిరిస్తున్నారని అదేమిటి అని అడిగితే నేను తెలుగుదేశం పార్టీ మహిళా నేతనని మేము మాట్లాడుతున్నట్లు తెలిపారు. మేము దళిత వర్గానికి చెందిన పేదవారమని కావలి పట్టణ పరిధిలోని అడవిరాజుపాలెం గ్రామంలో నివసిస్తున్నామని వారు అనేక విధాలుగా మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మంగళవారం ఈ సమావేశంలో మాట్లాడారు. ప్రాంతం గ్రామంలో బిఎస్ఎన్ఎల్ భవనం ముందు వారి అనుమతితో రోడ్డు మార్గంలో బ్రతుకు తెరువు కోసం వ్యాపారం చేసుకునే జీవనం సాగిస్తున్నాము. అవి డాక్టర్ వెంకటరమణ పద్మావతి శ్రీదేవి కొనుగోలు చేశారని తెలియడంతో వారిని కూడా అనుమతి కోరి షాప్ నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో మా షాపును బిఎస్ఎన్ఎల్ భవనం ముందు నుంచి తీసివేయాలంటూ వారు తెలిపారు. అయితే బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వారు తీయమంటే తీస్తామని తెలిపామని వారు దానికి వినకపోగా మమ్మల్ని ఇష్టానుసారంగా బూతులతో దుర్భాషలాడుతూ, రౌడీలను తీసుకువచ్చి బెదిరిస్తున్నారని వాపోయారు. మా బిడ్డలు ఎక్కడ ఉద్యోగాలు చేసుకుంటూ ఉంటే వారిని ఈ విషయంలోకి తీసుకురావడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. మా బ్రతుకుతెరువు కోసం మేము షాప్ పెట్టుకొని జీవిస్తున్నామని వాళ్ళకి ఏమి సంబంధం అని తెలిపారు. మమ్మల్ని రౌడీల చేత బెదిరించే విషయం ఎస్పీ కూడా సోమవారం అర్జీ రూపంలో అందజేశామని తెలిపారు. మాకు ఆరోగ్యం సరిగా లేని వృద్ధ దంపతులమని మాకు ఏదైనా వారి నుండి ప్రాణహాని తలపెట్టిన మాకు ఏదైనా జరిగిన దాన్ని కారణం వారేనని తెలిపారు.

## బీదకు శుభాకాంక్షలు : ఎమ్మెల్యే కాకర్ల

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ బీద రవిచంద్రను మంగళవారం నెల్లూరులోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మూడోసారి జిల్లా అధ్యక్షుడిగా బీద నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులు కష్ట పడి చదివితే ఉజ్వల భవిష్యత్తు



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు విద్యార్థి దశలోనే చెడు అల వాట్లకు దూరంగా ఉంటూ కష్టపడి చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంపీడీవో బీ.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దాసరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వంద రోజుల ప్రత్యేక తరగతుల కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా విని మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పాఠశాలకు హాజరుకాని పదో తరగతి విద్యార్థి ఇంటికెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్య యొక్క ఆవశ్యకతను వారికి అవగాహన కల్పించి విద్యార్థిని క్రమంతప్పకుండా పాఠశాలకు పంపాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మల్లు జ్ఞాపకార్ధంగా బస్సు షెల్టర్ ప్రారంభం



మర్రిపాడు, మేజర్‌న్యూస్ : మర్రిపాడు మండల పరిధిలోని కంపసముద్రం గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మల్లు రమణారెడ్డి తృతీయ వర్ధంతి కార్యక్రమం స్వాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, టిడిపి మండల కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్, చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులురెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన జ్ఞాపకార్థం గ్రామంలోని ప్రయాణికుల కోసం ప్రయాణికుల షెల్టర్‌ను నిర్మించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శేషం హజరత్ బాబు బూదవాడ సొసైటీ చైర్మన్ సుబ్బారెడ్డి, భీమవరం సొసైటీ వైస్ చైర్మన్ యలగాల వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ శాఖమూరి నారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ మాడుపూరు చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ యూత్ ఉపాధ్యక్షులు గుమ్మా రవీంద్రనాథ్ రెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి శాఖపురం సురేష్, ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ బాషా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్లతో ఆర్డీఓ సమీక్ష



కావలి, మేజర్‌న్యూస్ : కావలి ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ ఎస్ వంశీ కృష్ణ మున్సిపల్ కమిషనర్ జి.శావణ్ కుమార్‌తో కలిసి సమ్మరీ రీజనల్ అంశంపై అన్ని పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లుతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్డిఓకి సంక్షిప్తంగా వివరించారు. అనంతరం ఆర్డీవో స్పందిస్తూ పరిశీలించి సమస్యలు పరిశీలిస్తామని తెలిపారు. రివిజన్ ప్రక్రియను ఏజెంట్లు సమర్ధవంతంగా నిర్వహించాలని ఏ విధంగా నిర్వహించాలని తగు సూచనలు, సలహాలు ఏజెంట్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 26న మండల పరిషత్ సమావేశం

వింజమూరు, మేజర్‌న్యూస్ : వింజమూరు మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 26వ తేదీన శుక్రవారం నిర్వహింపబడుతుందని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన తెలిపారు.

# ప్రజాసమస్యలపరిష్కారం కోసం విలేజ్‌విజిట్ : ఆర్డీఓ



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కారం లక్ష్యంగా విలేజ్‌విజిట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. 'వన్‌మంత్‌వన్ విలేజ్‌ఫోర్‌విజిట్స్' కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలం పాతజంగాలపల్లిలో మంగళవారం రెండవవిడతగా గ్రామసభను నిర్వహించారు. తహశిల్దారు పి.పద్మజాకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆర్డీవో పావని పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం నిర్ధేశించిన కార్యక్రమంలో భాగంగా క్రమం తప్పకుండా నెలలో ఒక గ్రామాన్ని నాలుగుదపాలుగా విచ్చేస్తున్నామని, ప్రజాసమస్యలు తెలుసుకుంటున్నామని, ప్రజలనుండి అర్జీలు స్వీకరిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. గత వారం ఇక్కడకు విచ్చేసిన సందర్భంగా ప్రజలిచ్చిన అర్జీలలోని సమస్యలను పరిష్కరించిన 10-1, అడంగల్ తదితర పత్రాలను ఆర్డీవో సంబంధిత ప్రజలకు పంపిణీ చేశారు. తమకు ప్రజలిచ్చే అర్జీల్లోని సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, రికార్డుల ఆధారంగా పరిష్కరిస్తున్నామని, రికార్డుల్లో ఏదేని తప్పిదాలుంటే సరిచేయనున్నామని ఆర్డీవో పావని పేర్కొన్నారు. ఈసందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజలిచ్చిన అర్జీలను ఆమె స్వీకరించారు. త్వరితగతిన సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిప్యుటి ఎంపిడివో భువనేశ్వరి, విఆర్‌వో వి.మురళీధరరావు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీకార్యదర్శి, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణితంలో ఘటికుడు శ్రీనివాసరామానుజన్



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : గణితశాస్త్రంలో అత్యంత ఘటికుడు శ్రీనివాసరామానుజన్ అని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.పోతులూరయ్య పేర్కొన్నారు. సోమవారం శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా గణితశాస్త్రదినోత్సవాన్ని ఈపాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాపోతులూరయ్య శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గణిత శాస్త్రఉపాధ్యాయుడు కె.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో పోతులూరయ్య ప్రసంగిస్తూ గణితశాస్త్రానికి రామానుజన్ చేసిన కృషి, పరిశోధనలు అమోఘమన్నారు. ఆయన చేసిన కృషిని వాయన కొనియాడారు. గణితశాస్త్ర ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శ్రీనివాసరామానుజన్ బ్రిటిష్‌పాలనాకాలంలో భారతదేశానికిచెందిన గణిత శాస్త్రవేత్త అని తెలిపారు. 20వశతాబ్దపు ప్రపంచప్రఖ్యాతిగాంచిన గొప్ప గణితమేధావుల్లో ఒకరన్నారు. శుద్ధగనితంలో ఆయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకున్నా గణితవిశ్లేషణ, సంఖ్యాశాస్త్రం, అనంతశ్రేణులు, అవిరామభిన్నాలు లాంటి గణిత విభాగాల్లో విశేషమైన కృషి చేశారన్నారు. అప్పట్లో ఇక పరిష్కారం కావు అన్న సమస్యలకు ఆయన పరిష్కారం కనగొన్నారని శ్రీనివాసరామాజుజన్‌ను కొనియడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, రొట్టే వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, కె.సి.మస్తానయ్య, పి.డి శ్రీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూఆక్రమదారుడిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకి వినతి



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : సంగం మండలం తలుపూరుపాడులో మహ్మద్‌రఫీకి చెందిన భూమిని ఆక్రమించుకున్నవారిపై తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకులు ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావనిని కోరారు. ఈమేరకు మంగళవారం వారు ఆమెకు ఒక వినతిపత్రం అందజేశారు. సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి యామాల మధు, రైతుసంఘ జిల్లా అధ్యక్షుడు ఎస్.కె.సానవాజ్‌లు మాట్లాడుతూ తలుపూరుపాడులో మహ్మద్‌రఫీ గత 15సంవత్సరాలుగా 8ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటున్నాడన్నారు. కొంతకాలంగా ఆ భూమిని గ్రామంలోనివారికి కౌలుకిచ్చాడన్నారు. మరో వ్యక్తి తనకున్న భూమిలో ఈ 8ఎకరాలను కలుపుకోవాలన్న దురుద్దేశంతో పొలం హద్దులు మార్చిచూపుతున్నాడని, పలుదపాలు ఆ భూమిని అమ్మాలంటూ భయ భ్రాంతికి గురిచేస్తున్నాడని, గత ప్రభుత్వహయాంలో రఫీని ఆ పొలంలో ప్రవేశించకుండా అడ్డుకున్నారని వారు పేర్కొంటూ ఈవిషయమై పలు దపాలు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందించలేదని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశాడన్నారు. ఈపొలం హక్కుదారుడికి రైతుభరోసా నగదు కూడా వస్తుందన్నారు. రికార్డుల్లో హద్దులున్నా సర్వే చేయకుండా కాలయాపన చేస్తున్నారని వారు పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి రఫీ భూమిని సర్వేచేయాలని, హద్దులు చూపాలని వారు కోరారు. రఫీని భూమిలో ప్రవేశించకుండా అడ్డుకుంటున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జంగం నాగరాజు, జిల్లా సమితి సభ్యులు ఇండ్ల అంకమ్మ, కొండయ్య, రమణయ్య, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# వీబీజీ రాంజీ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి



కావలి, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన విబిజి రాంజీ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీలు మంగళవారం ఆర్డీఓ వంశీకృష్ణను కలిసి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు వలన గ్రామీణ వికాసానికి తీవ్రమైనటువంటి ముప్పు వాటిల్లుతుందని వాటిల్లుతుందని తక్షణమే ఈ బుల్లును ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వందరోజుల ఉపాధిహామీకి ఎటువంటి గ్యారెంటీ లేదని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్రం 90శాతం రాష్ట్రం 10శాతం నిధులతో నడుస్తుండగా కాజాగా వెలువడిన బిల్లులో కేంద్రం 60శాతం రాష్ట్రం 40శాతం నిధులతో ఈ పథకం అమలవుతుందని, ఇది రాష్ట్రాలపై తీవ్రమైన భారంగా మారి భవిష్యత్తులో ఉపాధి హామీ పథకం నిర్వీర్యం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లు జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడమే కాకుండా, చట్టంలో ఉన్న ఉపాధి హక్కుల హామీని కూడా రద్దు చేస్తుందని, దేశంలో కోట్లాదిమంది ఉపాధి హామీని హక్కుగా ఉన్నటువంటి పథకాన్ని భవిష్యత్తులో నీరు కార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చిందని, ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, కృష్ణ, దామ అంకయ్య, కొప్పర్తి నాగరాజు, పిడిఎస్యు రాష్ట్ర మాజీ నాయకులు భాస్కర్, తదితరులు ఉన్నారు.

## ప్రజాసౌకర్యార్థం సిమెంటుబెంచీలు ఏర్పాటు



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు పట్టణంలోని 20వవార్డు పరిధిలో ప్రజలసౌకర్యార్థం సిమెంటు బెంచీలను ఏర్పాటు చేశారు. అక్కడ వృద్ధులు తదితరులు సేదతీరేందుకు బెంచీలు అవసరమని ఆవార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఆయన ప్రోత్సాహంతో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి తాళ్ళూరు చంద్రశేఖర్ మానవసేవయే మాధవసేవగా భావించి తాళ్ళూరు వెంకటసుబ్బయ్య ధర్మపత్ని రత్నమ్మ జ్ఞాపకార్థం స్వంత నిధులతో సిమెంటు బెంచీలను ఏర్పాటు చేశారు. చంద్రశేఖర్‌కు సూరాభాస్కరరెడ్డి, తెలుగుదేశం నాయకులు నాగులూరు చిన్నబ్బయ్య, గుర్నాధం శ్రీనయ్య, యువనాయకుడు కళ్యాణ్, ఎరుకలసానినగర్ వాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చి బెంచీలను ఏర్పాటు చేయడంపట్ల వారు హర్షం వ్యక్తంచేసి చంద్రకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రశేఖర్ స్వచ్ఛంద,సమాజసేవలో ముందుకెళ్ళాలని, ఆయనకు భగవంతుని దీవెనలుండాలని వారు ఆకాంక్షించారు.

## సభ్యుల విశ్వాసాన్ని కోల్పోయిన ఎంపీపీ

వింజమూరు, మేజర్‌న్యూస్ : వింజమూరు మండల పరిషత్ అధ్యక్షులు ఇనగనూరి మోహన్ రెడ్డి సభ్యుల విశ్వాసాన్ని కోల్పోవడంతో అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సోమవారం తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాదిఅక్టోబర్ 31వ తేదీన ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఎంపీటీసీ సభ్యులు 12 మంది గాను 11 మంది హాజరయ్యారు. వారిలో ముగ్గురు ఎంపీటీసీలు ఓటింగ్‌లో పాల్గొనలేదు మిగిలిన ఎనిమిది మంది ఆయనకు వ్యతిరేకంగా ఓటింగ్ చేశారు. ఈ అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులు ప్రభుత్వానికి పంపడంతో ప్రభుత్వం పరిశీలించి ఎంపీపీ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నేడు బుధ లేదా గురు వారాలలో మండల ఉపాధ్యక్షులుగా ఉన్న ఇద్దరిలో ఒకరైన ఆనంగి రమణయ్య ను ఇన్చార్జి అధ్యక్షులుగా ఎన్నుకోనున్నట్లు సమాచారం.

## స్పీడ్‌గన్‌తో వాహనాలు తనిఖీ



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో మంగళవారం స్తానిక ఎస్ఐ షేక్ జిలానీ నాకాబంద్ వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం నూతనంగా సమకూర్చిన స్పీడ్‌గన్ పరికరంతో ఆయన వాహనాలను తనిఖీ చేశారు. ఈపరికరంతో వాహనాలవేగాన్ని గుర్తించ గలుగుతారు. జిల్లా ఎస్‌పి అజితవేజెండ్ల ఆదేశాలతో స్థానిక డిఎస్‌పి కె.వేణుగోపాల్, సిఐ జి.గంగాధర్‌ల సూచనలతో ఎస్ఐ జిలాని ప్రత్యేక నాకాబంద్ నిర్వహించారు. స్పీడ్‌గన్ పరికరంతో వాహనకారులు ప్రయాణించే వేగాన్ని గుర్తించగలుగుతామని, అతివేగాన్ని గుర్తించి కేసులు నమోదుచేయడం, ఫెనాల్టీలు విధించడం జరుగుతుందని ఎస్ఐ జిలానీ తెలిపారు. దాంతోపాటు వాహనాలకు సరైన రికార్డులు లేకున్నా, ద్విచక్రవాహనకారులు హెల్మెట్లు లేకున్నా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ జిలానీ పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ సరైన పత్రాలతో, లైసెన్సులతో, హెల్మెట్లతో ప్రయాణం చేయాలని ఆయన సూచించారు.

## స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి : జిల్లా జడ్జి శ్రీనివాస్

నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 6 స్పెషల్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు నగరంలో స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్, అడిషనల్ స్పెషల్ ఎక్సైజ్ మెజిస్ట్రేట్ పోస్టులు అలాగే స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పోస్టులు గూడూరు, సూళ్లూరుపేట, కావలి, ఆత్మకూరు కోర్టు పరిధిలో ఒక పోస్టు వంతున ఉన్నాయి. అర్హత ఉన్న అభ్యర్థులు జనవరి 3, 2026 సాయంత్రం 5 గంటల లోపల ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో కోరారు. అభ్యర్థుల విద్యార్హతలు, తదితర విషయాల కొరకు కోర్టు కార్యాలయంలోని నోటీసు బోర్డులో చూసుకొని దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

### గంజాయి బ్యాచ్ ఆకృత్యాలు అని సోషల్ మీడియా ద్వారా వెలువడిన

# కథనం పూర్తిగా అవాస్తవం : ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్



నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ : నగరంలోని చిన్న బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ క్వార్టర్స్ నందు గంజాయి బ్యాచ్ ఆకృత్యాలు అని సోషల్ మీడియా ద్వారా వెలవడిన కథనాలు, ఈ విషయం గురించి కొన్ని దినపత్రికలో వచ్చిన వార్తలను ఖండిస్తున్నట్లు ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, చిన్న బజార్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావులు వివరించారు. ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ హాస్పిటల్‌కు సంబంధించిన గడువు ముంచిన మందులను కార్డ్ బోర్డ్ పెట్టెలో ప్యాక్ చేసి, హాస్పిటల్‌కు ఆనుకుని ఉన్న పాత శిధిలవస్తులో ఉన్న పోలీస్ క్వార్టర్స్ (నెం. బి-16/20296) గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంచి తాళం వేశారని ఈ క్రమంలో రాక్ పిక్చర్స్ బ్యాచ్ కు చెందిన కొంతమంది మొన్న రాత్రి ఎక్కడికి వచ్చి భోజనం చేసి అనంతరం తాళం పగలగొట్టి మందులను నేలపై చల్లివేసి, అట్ట పెట్టాలను తీసుకెళ్లినట్లు అనుమానమని, అంతేకాకుండా సదురు పోలీస్ క్వార్టర్స్ పూర్తిగా ఖండం కాబడి ఉన్నప్పటికీ గతంలో అక్కడ నివసించిన స్టాఫ్ తమ పాత ఫర్నిచర్ అక్కడే స్టోర్ చేయబడి ఉందని, అదేవిధంగా నిత్యం ఈ యొక్క ప్రదేశంలో పోలీసులు బిట్ కానిస్టేబుళ్లు గస్తీ చేస్తుంటారని, ఇక్కడ అటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగడం ఉండదని, అయితే సోమవారం మధ్యాహ్నం ఈ మందుల ఫోటోలను గదిలో ఉన్న పాత సామాన్లు ఒక వైసీపీ ఇన్‌చార్జ్ కార్పొరేటర్ బాబీ భగత్ తన ప్రెస్ మీట్‌లో ఉపయోగించి మీడియాకు విడుదల చేశారని, వాస్తవానికి గతవారం మరో పాత క్వార్టర్స్‌లో తీసిన ఫోటోలు, అయితే వాటిని సోమవారం జరిగిన ప్రెస్ మీట్‌లో పోలీసులపై ఆరోపణలు చేయడానికి దుర్వినియోగం చేశారని అవి పూర్తిగా అవాస్తవం, సదరు వ్యక్తికి 91 సిఆర్‌పిసి క్రింద నోటీస్ ఇవ్వడం జరిగిందని ఆ ప్రదేశంలో ఎవరు గంజాయి తాగుతున్నారు. ఎవరు అమ్ముతున్నారు. అనే వాటిపై సమాచారం ఇస్తే వారి సమాచారం గోప్యంగా ఉంచి, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# బోధనలో సృజనాత్మకతతో విద్యార్థుల్లో సమగ్ర వికాసం : డా. సీతాపతి




వెంకటాచలం, మేజర్‌న్యూస్ : విద్యా బోధనలో కళలను అంతర్భాగంగా చేర్చినప్పుడే విద్యార్థుల్లో సృజనాత్మకతతోపాటు మానసిక వికాసం సాధ్య మవుతుందని విశాఖపట్నం ఫైవ్ ఆర్ట్స్ క్లబ్, ఒరిగామి కళా అకాడమీ ప్రతి నిధి డా. సీతాపతి అన్నారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం లోని సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం-2020లో ఉపాధ్యాయ విద్యపై దృక్పథాలు' అనే అంశంపై జరుగుతున్న ఈ కార్యక్రమం మంగళవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డా. సీతాపతి అధ్యాపకులకు ఒరిగామి, కిరిగామి, మండల ఆర్ట్, వార్లీ ఆర్ట్, ఫింగర్ ప్రింట్ ఆర్ట్ వంటి ఐదు కళా రూపాలపై ప్రయోగాత్మక శిక్షణ అందించారు. క్లిష్టమైన పాఠ్యాంశాలను కూడా కళల సహాయంతో సులభంగా, ఆసక్తికరంగా బోధించవచ్చని ఆయన వివరించారు. కార్యక్రమ సమన్వయకర్త డా. ఆర్.మధుమతి మాట్లాడుతూ.. నూతన విద్యా విధానం లక్ష్యాలను సాధించడంలో సృజనాత్మక బోధనా పద్ధతులు కీలకంగా నిలుస్తాయని తెలిపారు. ఉపాధ్యాయ విద్యలో అవసరమైన మార్పులపై ఈ కార్యక్రమం ద్వారా విస్తృత చర్చ జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, డా. బీవీ సుబ్బారెడ్డి, వివిధ బి.ఎడ్ కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాధారిత బోధనపై అవగాహన పొందారు.

# జేఈఈ మెయిన్స్ రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌లో నారాయణ విద్యార్థుల ప్రతిభ




నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ : స్థానిక బాలాజీ నగర్ నారాయణ ఒలింపియాడ్, ఈ-టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటారు. విద్యార్థులు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్స్ స్టేట్ లెవెల్ పరీక్షలో అసాధారణ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్‌ను సాధించారు. ఈ పరీక్షలో పాల్గొన్న నారాయణ విద్యార్థులు 300కి 300 మార్కులతో 14 మంది విద్యా ర్థులు పూర్తి మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాఠశాలవిద్యార్థుల ఈ ఘన విజయం నారాయణ విద్యా సంస్థల బలమైన అకాడెమిక్ విధానం, నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ విజయం భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరిన్ని గొప్ప విజయాలకు పునాది కావాలని ఆకాంక్షిం చారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వందన, అకాడెమిక్ డీన్ సురేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొని, విజేతలను అభినందించారు.

# మద్యం విక్రయాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



పొదలకూరు, మేజర్‌న్యూస్ : మద్యం దుకాణాల లైసెన్స్ దారులు మద్యం విక్రయాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎం.శంకరయ్య అన్నారు. మంగళవారం పొదలకూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ కార్యాలయంలో లైసెన్స్ మద్యం దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపులకు మద్యం విక్రయించరాదని, ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువగా మద్యం అమ్మ రాదన్నారు. అలా నిబంధనలు వ్యతిరేకించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. లైసెన్స్ దారులకు త్వరలో ప్రభుత్వం కమిషన్ పెంచే ఆలోచనలో ఉందన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది విక్రయాలు పెంచేలాగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్ఐ అయ్యప్ప, సిబ్బంది, మద్యం లైసెన్స్ దుకాణదారులు ఉన్నారు.

## డిజిటల్ కంటెంట్ స్ట్రాటజీపై వీఎస్‌యూలో శిక్షణ



వెంకటాచలం, మేజర్‌న్యూస్ : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ కంటెంట్ స్ట్రాటజీపై ఒకరోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పీఎం-ఉషా సహకారంతో జరుగుతున్న 12 రోజుల క్రియేటివ్ రైటింగ్, ప్రొఫెషనల్ కంటెంట్ డెవలప్‌మెంట్" సర్టిఫికేట్ కోర్సులో భాగంగా ఈ శిక్షణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన డా. పి.రాజుగోపాల బాబు వెబ్ రైటింగ్, ఎఫ్-ప్యాటర్న్ రీడింగ్, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు అనుగుణంగా కంటెంట్ రూపొందించే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్ సెషన్‌లో విద్యార్థులు సోషల్ మీడియా కంటెంట్ క్యాలెండర్ రూపొందించి తమ వ్యూహాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని పీఎం-ఉషా కోఆర్డినేటర్లు డా. బిఎస్ఎస్ భగవాన్, డా. ఆర్.ప్రభాకర్ పర్యవేక్షించగా, గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులు, పరిశోధకులు, పీజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది సుబ్బరామయ్య మృతి



నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు బార్ అసోసియేషన్‌కి చెందిన సీనియర్ న్యాయవాది ములుముడి సుబ్బరామయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. గత 50 సంవత్స రాలుగా నెల్లూరులో న్యాయవాదిగా ములుముడి సుబ్బరామయ్య సివిల్ కేసులు వాదించడంలో మంచి పేరు సంపాదించారు. నెల్లూరు నగరం, స్టోన్ హౌస్ పేటలో స్వగృహంలో ఉన్న దివంగత న్యాయవాది భౌతిక కాయాన్ని పలువురు నెల్లూరు న్యాయవాదులు సందర్శించి ఆయనకు నివాళులర్పించారు. వీరి కుమారుడు ములుముడి నరసింహ కూడా నెల్లూరులో న్యాయవాదిగా మాజీ ఏజీపి ఫణిరత్నం వద్ద జూనియర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. న్యాయవాది మృతికి రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పులిమి అయ్యప్ప రెడ్డి, జనరల్ సెక్రెటరీ నాగరాజు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జల్లి పద్మాకర్, బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ పణిరత్నం, మాజీ అడిషనల్ పిపి కుడుముల రవికుమార్, తదితరులు తమ సంతాపాన్ని ప్రకటించారు.

## సెల్ టవర్ నిర్మాణం పై ప్రజలు ఆందోళన



కావలి, మేజర్‌న్యూస్ : కావలి శాంతినగర్ ఎక్సైజ్ ఆఫీసు వెనుక భాగాన ప్రజల నివాసాల మధ్యన ఒక కార్పొరేట్ కంపెనీకి సంబంధించిన సెల్ టవర్ నిర్మాణం జరుగుతుంది. ఈ సెల్ టవర్ ప్రభుత్వ భూమి ఇక్కడ నివసిస్తున్న నివాసులు ఇరిగేషన్ శాఖ వారిని తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్‌ని ఈ విషయంపై నిర్మాణం జరుగుతున్న సెల్ టవర్‌ను తక్షణమే నిలిపివేయాలని అధికారులకు విన్నవించుకున్నారు. ఈ నిర్మాణం వల్ల పొల్యూషన్ ప్రభలుతుందని తద్వారా మా ఆరోగ్యం క్షీణించి అనారోగ్య పాలవుతానికి ఈ సెల్ టవర్ కారణం అవుతుంది కాబట్టి వెంటనే స్పందించి ఈ నిర్మాణాన్ని ఆపాలని వారు కోరారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ జంపని కిరణ్‌ను సంప్రదించగా తమ దృష్టికి ఈ రోజే వచ్చినదని కాలనీవాసుల కోరిక మేరకు కావలి మండల రెవెన్యూ సర్వేర్లు పంపించి దాన్ని పరిశీలించాలని లిఖితపూర్వకంగా కూడా వారికి సమాచారం ఇవ్వడం జరిగిందని, సర్వే ప్రకారం ఆ స్థలం ఇరిగేషన్ శాఖ వారిదైతే తక్షణమే చర్యలు తీసుకొని దాని తొలగిస్తామని వారు తెలిపారు.

# రాపూరు కోసం స్వచ్ఛంద నిరసన

● గొంతుకలన్ని ఏకమై వద్దని వద్దని నినాదాలు ● నెల్లూరు ముద్దు-తిరుపతి వద్దు అదే మా అభిమతం ● సేవ్ రాపూరుకు భారీ మిశ్ర స్పందన
● పట్టణంలో భారీ ర్యాలీ స్వచ్ఛందంగా బంద్ పాటించిన అన్ని వర్గాలు ● సేవ్ రాపూరు బంద్ సంపూర్ణం - నిర్మానుషంగా మారినా పట్టణం






రాపూరు, మేజర్‌న్యూస్ : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాతో తమకున్న అనుబంధాన్ని, ప్రేమానురాగాలను, బాంధవ్యాలను, ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం తమ జిల్లా వాసి అయిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని మరిచిపోయి నూతనంగా ఏర్పాటు అయిన తిరుపతి జిల్లాలో కలిసేందుకు తమకు ఎటువంటి ఇష్టంలేదని, ససేమేరా అంటూ రాపూరు మండలంలోని అన్నివర్గాల ప్రజలు ఏకమై ఏకతాటిపై గళం ఎత్తి నినాదించారు. సేవ్ రాపూర్ నినాదంతో మంగళవారం పట్టణంలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీ విజయవంతమైంది. అదేవిధంగా సేవ్ రాపూరు నినాదంతో చేపట్టిన బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది. మండలంలోని అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన అన్నివర్గాల ప్రజలతో రాపూరు పట్టణం కిక్కిరిసిపోయింది. బందు నేపథ్యంలో చేపట్టిన ర్యాలీ విజయవంతం అయిన అనంతరం జేఏసీ ధర్నా వేదిక ప్రాంతంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమకు రాపూరు ప్రాంతాన్ని నెల్లూరు జిల్లాలోని కొనసాగించాలని ముక్తకంఠంతో తీర్మానించారు. రాపూరు మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఉద్యోగ ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రైవేటు పాఠశాలల నిర్వహకులు, విద్యార్థిని విద్యార్థులు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు యువతీ యువకులు, మహిళలు భారీ సంఖ్యలో ఈ నిరసన ర్యాలీకి సంపూర్ణ సంఘీభావం తెలిపే సేవ్ రాపూరుకు మద్దత్తుగా నిలిచారు. పట్టణంలోని సిద్ధలయ్య సెంటర్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు నిరసన భారీ ర్యాలీ చేపట్టారు. తిరుపతి వద్దు-నెల్లూరు ముద్దు, వద్దు వద్దు తిరుపతి జిల్లా, ముద్దు ముద్దు నెల్లూరు జిల్లా, సేవ్ రాపూరు అనే నినాదాలతో పట్టణ పురవీధుల్లో హోరెత్తాయి. ఈ నిరసన భారీ ర్యాలీ సిద్ధలయ్య సెంటర్ నుండి బజారు వీధి, ఆర్టీసీ బస్టాండు మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఎన్డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనంజయరెడ్డి పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ అధ్యక్షులు చెన్ను తిరుపాల్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు చెన్ను అశోక్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు తమ వంతు మద్దత్తు ఇవ్వడంతోపాటుగా రాపూరును నెల్లూరు జిల్లాలోని కొనసాగించేందుకు రాపూరు ప్రజలు ఏ నిర్ణయం తీసుకున్న మా కుటుంబ సభ్యులు కట్టుబడి ఉంటామని, అదే విదంగా స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తదితరులతో మాట్లాడి రాపూరు ప్రాంతాన్ని నెల్లూరు జిల్లాలోనే యధావిధిగా కొనసాగించేందుకు సహకరిస్తామని ఎన్డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనంజయరెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, సేవ్ రాపూరు ఉద్యమం జేఏసీ కన్వీనర్ దామిశెట్టి సురేష్, మారంరెడ్డి మధుసూదన్ రెడ్డి, జనసేన మహిళా నాయకురాలు కొండాపురం కస్తూరి, ఎమ్మార్పీఎస్ నాయకులు గోవిందయ్య, సికిందర్, సోహైల్, రఫీ, అఫ్రోజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులపై ప్రత్యేక దృష్టి సారించండి : ఎమ్మెల్యే సోమిరెడ్డి







పొదలకూరు, మేజర్‌న్యూస్ : పేదరికంలో మగ్గిపోయే గిరిజనులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు. పొదలకూరు మండల పరిషత్ కార్యాలయంలో వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలకు మంగళవారం ఆయన 5జి సెల్ ఫోన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమాయకులు, నిరక్షరాస్యులు, మంచోళ్ళు ఎవరైనా ఉన్నారంటే అది గిరిజనులేనని అన్నారు. వారి అభివృద్ధికి అధికారులతోపాటు నాయకులు కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గిరిజనుల కోసం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి మూడు వేల మందికి ఆధార్ కార్డులు ఇప్పిచ్చినట్లు తెలిపారు. గిరిజనుల్లో డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందితోపాటు టిడిపి నాయకులపై కూడా ఉందన్నారు. ఒక్కో తల్లికి ఒకరిద్దరూ బిడ్డలు మాత్రమే ఉంటారని, అంగన్వాడీ కార్యకర్తలకు మాత్రం పది మంది దాకా బిడ్డలు ఉన్నట్లేనని వారి కేంద్రాలకు వచ్చే చిన్నారులను కడుపులో పెట్టుకుని చూసుకోవాల్సిన బాధ్యత వారి పైన ఉందన్నారు. వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 254 మంది అంగన్వాడి కార్యకర్తలకు సెల్ఫోన్లు అందజేశామన్నారు. ఒక్కో సెల్ఫోన్ విలువ 14,000 రూపాయలని, ఇతర అవసరాల కోసం వినియోగించకుండా అంగన్వాడి సేవల కోసం ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ విజయలక్ష్మి, ఎంపిడిఓ నరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ మస్తాన్ బాబు, పీఏసీఎస్ డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున నాయుడు, మండల టీడీపీ రైతు అధ్యక్షుడు యెత్తపు వెంకటరెడ్డి, మండల టీడీపీ మహిళాధ్యక్షురాలు ఆదాల సుగుణ, ఎఎంసి డైరెక్టర్లు అక్కెం సుధాకర్ రెడ్డి, వెంపులూరు అరుణ, వెన్నపూస వెంకటరమణారెడ్డి, సూపర్వైజర్‌లు, నాయకులు పాల్గొన్నారు.



## ఒంగోలు ఎంపీని కలిసిన ఇన్‌చార్జ్ మేయర్

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నగరంలోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని మంగళవారం నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ పి.రూప్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బీద రవిచంద్రను మాగుంట లేఔట్ లోని ఆయన నివాసంలో రూప్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శోధన్ నగర్ నందు మాజీ నగర మేయర్ నందిమండలం భానుశ్రీని రూప్‌కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## పేదలకు మరింత సేవలు అందించాలి



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జిల్లాలో సాల్వేషన్ ఆర్మీ వారి సేవలను విస్తృత పరచి పేదలకు మరింత సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. మంగళవారం దర్గా మిట్టలోని డి.హెచ్‌క్యూ ప్రాంగణంలో సాల్వేషన్ ఆర్మీ తరపున జీసెస్ జన్మదినం సందర్భంగా పేదలకు చీరలు, బ్లాంకెట్‌లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పేదలకు చీరలు, బ్లాంకెట్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాల్వేషన్ ఆర్మీ పేదలకు చేసే సేవలో తమ వంతు సహాకారం ఉంటుందన్నారు. సీతా కాలములో పేదలకు బ్లాంకెట్లు పంచడం మంచి పరిణామని అన్నారు. క్రస్తవ సదర, సోదరీ మణులు ప్రేమానురాగాలతో, క్రిస్మస్ వేడుకలను అందరూ ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాల్వేషన్ ఆర్మీ డివిజినల్ కమాండర్ డి.జొసెఫ్, వారి సతీమణి సుసీలమ్మ, డివిజినల్ సెక్రెటరీ కలు జయ కుమార్, రత్నం, పాస్టర్లు ప్రశాంత్ కుమార్, జ్యోతి, కోర్ సెక్రటరీ టి.బాల సుధాకర్, టి.విజయ కుమార్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజమన్నార్‌గా శ్రీ రంగనాథుడు



నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు మంగళవారం పగల్ పత్తు ఉత్సవాలలో భాగంగా సాయంత్రం 4వ ఉత్సవం అయిన శ్రీ రాజమన్నార్ అవతారంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామి వారు కనివిందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ఉభయదాత కీ.శే. మొగిలి నంబెరుమాళ్ శెట్టి కుమారులు కీ.శే. మొగిలి రాధాకృష్ణయ్య శెట్టి కుమారుదు మధుసూదన్ రావు' వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కాత్యాయని వ్రతం



నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు దుర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం శ్రీ అమ్మవారికి అనివెట్టి మండపం నందు ప్రత్యేకంగా ప్రత్యేకపూల అలంకారం చేసి కాత్యాయని వ్రతం చేయుట జరిగింది. స్త్రీలు సౌభాగ్యం కొరకు, ఆయు రారోగ్యముల కొరకు, అన్యోన్య దాంపత్యము కొకు ఈ యొక్క కాత్యాయని వ్రతంను చేయవచ్చునని పండితులు తెలిపారు. ఈ వ్రతంను ఆచరించిన యెడల ఉత్తమమైన ఫలితాలు లభించును. పై కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవార్ల తీర్థప్రసాదములు స్వీకరించుట జరిగింది. పై కార్యక్రమాలన్నీ ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వ హణాధికారి పర్యవేక్షణలో జరిగాయి.

## అంగన్వాడి కేంద్రంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కనపర్తిపాడు అంగన్వాడీ కేంద్రంలో నెల్లూరు సిడిపిఓ టి.అరుణ ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు సిడిపిఓ టి.అరుణ పాల్గొన్నారు. అనంతరం పిల్లలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప, కోఆర్డినేటర్ అశోక్ కుమారి, అంగన్వాడీ టీచర్ వసంత, హెల్పర్ తదితరులు పాల్గొన్నారు.